## మాజీ మండల కన్వీనర్‌ని సత్కరిస్తున్న మంత్రులు

శెట్టూరు, నవంబర్ 6 ప్రభాతవార్త



మాజీ మండల కన్వీనర్‌ని సత్కరిస్తున్న మంత్రులు

శెట్టూరు మండల వైఎస్ఆర్ సిపి మాజీ కన్వీనర్ సోమ నాథ్‌రెడ్డి జగనన్న ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాదయాత్రకు చేదోడుగా ఉంటూ పాదయాత్ర మొదలైనప్పటి నుంచి చివరి దాకా జగనన్న తోడుగా నడిచి జగనన్న ఆశయాలకు బాస టగా నిలిచిన సోమనాథరెడ్డిని పార్టీ గుర్తించి కేంద్ర కార్యాల యమైన తాడేపల్లికి పిలిపించు కుని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు. ఈ సంద ర్భంగా సోమనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ నన్ను గుర్తించి సత్కరించినందు కు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపినారు. ఈ సత్కా రంతో నాపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. పార్టీ ప్రతిష్ట కోసం నిత్య శ్రామికుడిని, పార్టీ అభివృద్ధికై ఎప్పుడు తోడ్పడుతానని తెలపడం జరిగింది.

## వంతెనలు,కల్వర్లులను వెంటనే పునర్నించాలి

-అర్‌డిఓకు వినతిపత్రం-జిల్లా కలెక్టర్‌కు లేఖ వ్రాసిన అర్‌డిఓ

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త



ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో వంతెనలు,కల్వర్టులు, క్యాజ్‌వేలు కూలిపోయి ప్రజలకు ప్రయాణ సౌకర్యాలతో పాటు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, కనుక వెంటనే యుద్ధప్రాతిపదికన మరమ్మతు చేయాలని విజ్ఞప్తి చేస్తూ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఉమా మహేశ్వరనాయుడు అర్‌డిఓ నిశాంత్‌రెడ్డికి వినతి పత్రం అంద జేసారు. ప్రధానంగా కళ్యాణదుర్గం-ధర్మవరం ప్రదాన రహదారిలో నూతిమడుగు వద్ద పెన్నానదిపై వంతెన కూలిపోయిందని వివరించారు. అలాగే రాళ్ల అనంతపురం, జెల్లిపల్లి,కుర్లపల్లి చెన్నేపల్లి గ్రామాల వద్ద క్యాజ్‌వేలు కూలి పోయాయని, కుందుర్పి మండలంలో శీగలపల్లి-నాగేపల్లి అంతరాష్ట్ర రహదారిలో క్యాజ్‌వే బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామం వద్ద వేదవతినదిపై కూడా క్యాజ్‌వే కూలిపోయిందని వినతిపత్రంలో వివరించారు. ఇందుకు స్పందించిన అర్‌డిఓ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కళ్యాణదుర్గం అర్ అండ్ బి అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లి వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖలు వ్రాసినట్లు ఉమామహేశ్వరనాయుడు పేర్కొన్నారు.

## ఓబయ్య సేవలు చిరస్మరణీయం



స్వాతంత్ర్యసమరయోధుడు ఓబయ్యకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు కంబదూరు ఐ.ఓబయ్య దేశానికి, ప్రజా నాయకుడుగా సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. అదివారం ఓబయ్య 14వ వర్ధంతి సందర్భంగా కళ్యాణదుర్గం, కంబదూరు కేంద్రాలలో ఈడిగ సుధీర్ అధ్వర్యంలో ఓబయ్య నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిశోర్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడుగానే కాకుండా మాజీ సమితి అధ్యక్షులుగా, ఎంఎల్‌సిగా, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్‌గా వివిధ పదవులను నిజాయితీగా నిర్వహించి తనను అశ్రయించిన వారికి విలువైన సేవలు అందించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు.ఓబయ్య స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని,ప్రజాసేవలను భావితరాల వారికి కూడా స్ఫూర్తిని నింపేలా ఓబయ్య జీవిత చరిత్రను పుస్తక రూపంలో తీసుకువచ్చేందుకు కుటుంభ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్ల ఈరన్న,మాల ఎర్రిస్వామి, బోయనాగరాజు,కొలిమిదాదా, ఫకృద్దీన్, జర్నలిస్టు లింగప్రసాద్,కంబదూరు మండల నాయకులు పాల్గొన్నారు.

## హిత చింతక్ అభియాన్ కార్యక్రమం

- ప్రారంభించిన శ్రీరామ్మూర్తి



అభియాన్ ప్రారంభిస్తున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

రాయదుర్గం నవంబర్ 7 ప్రభాతవార్త

విశ్వ హిందూ పరిషత్ దేశ వ్యాప్తంగా 1964 విశ్వ హిందూ పరిషత్ దేశ వ్యాప్తంగా 1964 నుంచి అవిశ్రాంతంగా హిందూ ధర్మ రక్షణకై పాటు పడుతూ, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ అన్యాక్రాంతం అవుతున్న దేవాలయాల రక్షణ చేస్తూ మత, మార్పిడులను అడ్డుకట్టఉ, గో సంరక్షణ చేస్తూ వస్తున్నది ప్రతి ఏడు సంవత్సరాలకు ఒక మారు హిత చింతక్ అభియాన్ ( సభ్యత్వం) కార్యక్రమాన్ని ఆదివారం రాయదుర్గం పట్టణంలో శ్రీ రామ్మూర్తి స్వాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఈనెల 20 వతేదీ వరకు హిత చింతక్ అభియాన్ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. హిందూ బంధువులు రూ. 20 లు చెల్లించి విశ్వ హిందూ పరిషత్‌లో సభ్యులుగా చేరాలని రాయదుర్గం విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు దేవిరెడ్డి రాజేష్ కోరారు.

## హిందూ ధర్మ రక్షణకూ ముందుకు రావాలి



మాట్లాడుతున్న దేవరెడ్డిపల్లి రాజేష్

రాయదుర్గం నవంబర్ 6 ప్రభాతవార్త

హిందూ ధర్మ రక్షణ, ఆలయాల పరిక్షణకై విశ్వహిందూ పరిషత్ పోరాట పటిమ సాగిస్తూనే ఉంటుందని. రాయదుర్గంలోని చిన్న ఆంజినేయస్వామి ఆలయం నిర్మాణానికి తీవ్ర స్థాయిలో పోరాటం చేపడుతోందని ఇందుకు హిందువులు, కుల సంఘాలతో కలిసి రావాలని రాయదుర్గం విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు దేవరెడ్డి పల్లి రాజేష్ పేర్కొన్నారు. రాయదుర్గంలోని పాత బస్టాండ్‌కి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో దశాబ్ధాలుగా హనుమాన్ దేవస్థానం ఉన్న సంగతి రాయదుర్గం పట్టణ ప్రజలకు విధితమే. అయితే ప్రస్తుతం ఉన్న పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహారించి కరోనా నిబంధనలను అడ్డుపెట్టుకుని అక్కడున్న హనుమాన్ విగ్రహన్ని తెచ్చి మురికి కాలువపై పెట్టి ఖాళీ స్థలంలో కట్ట నిర్మించిన విషయం మీకు తెలిసిందేనన్నారు. ఈ విషయంపై స్పందించలేదు. కొంత కాలం తర్వాత అక్కడ ఉన్న కట్టను తొలగించి హనుమాన్ విగ్రహాన్ని యథా స్థలంలో కూర్చోబెట్టారని, ఈ బాధ్యత విశ్వహిందూ పరిషత్ బాధ్యత తీసుకుని చిన్న హనుమాన్ ఆలయ నిర్మాణాన్ని మొదలు పెట్టగా మునిసిపల్ అధికారులు అడ్డు చెప్పారు. రాయదుర్గం ఎమ్మెల్యే, మునిసిపల్ పాలకులు ఇప్పుడు మాట మార్చి ఇక్కడ ఆలయ నిర్మాణం చేపట్టకూడదని ఆలయం కోసం తీసిన పునాది గుంతలను బలవంతంగా పూడ్చి వేశారు. దశాబ్దాలుగా ఉన్న దేవుడి గుడికి అడ్డు చెప్పడం సరికాదని, హిందువుల మనోభావాలకు వ్యతిరేఖంగా వ్యవహరించడం బావ్యం కాదని విశ్వ హిందూ పరిషత్ తెలియజేసింది. దశాబ్దాలుగా ఉన్న దేవాలయం అక్రమమని తొలగిస్తే, పట్టణంలో ప్రభుత్వ భూమిలో మునిసిపల్ రిజర్వ్ సైట్లలో రెవిన్యూ శాఖకు సంబంధించిన అత్యంత విలువైన స్థలాలలో అనేక అక్రమ మసీదులు, చర్చిలు నిర్మించారు. పేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను మసీదులు, చర్చిలుగా మార్చిన నాటి పరిస్థితి ఏంటని వాటిని కూడా ఇలాగే కూల్చగలరా అని ప్రశ్నించారు. ఈ స్థలంలో ఆలయ పున: నిర్మాణానికై విశ్వ హిందూ పరిషత్ 7 నుంచి పోరాటానికి సిద్ధమవుతోందని అన్ని కులసంఘాలు కలిపి రావాలని పిలుపునిచ్చారు.

## సంకల్ప యాత్రకు 5 సంవత్సరాలు పూర్తి

బొమ్మనహాల్, నవంబర్ 6 ప్రభాతవార్త



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని గోనేహాళ్ క్రాస్‌లో సంకల్ప యాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వైఎస్ఆర్‌సిపి నాయకులు గోనేహాళ్ వెంకటాప్పతి రెడ్డి ఆదివారం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టి ఐదు సంవత్సరాలు పూర్తి అయిందని, ఈ ఐదు సంవత్సరాల్లో ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల ఖాతాల్లో జమా చేసిన ఘనత వారికే దక్కిందని కొనియాడారు. సంకల్ప యాత్ర ప్రజల్లో చైతన్యం తేవడానికి పార్టీ బలోపేతం చేయడానికి ఎంతో సహకరించిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉద్దేహాళ్, గోవిందవాడ, బొమ్మనహాల్ గ్రామాల ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపిపి యు.పద్మ, జడ్పిటిసి నీలవేణి, వైస్ ఎంపిపిలు రమేష్, నాగరత్నమ్మ, కోఆప్షన్ మెంబర్ మహబూబ్ బాషా, జిల్లా స్టీరింగ్ మెంబర్ వన్నల్లి రామాంజినేయులు, సర్పంచులు కృష్ణ, గాదిలింగ, శకుంతలమ్మ, ముక్కన్న, యోగేశ్వర్‌రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, వైస్ సర్పంచులు పరమేశ్వర, తిప్పేస్వామి, మాజీ సర్పంచు కోటేశ్వర్‌రెడ్డి, గురురాజ్ గౌడ్, రాజశేఖర్, సుంకన్న, మోహన్ శెట్టి, బొజ్జప్ప, రామకృష్ణ, యల్లప్ప, సుధీర్, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిటిసి చిక్కన్న, మాజీ ధర్మకర్త వన్నూరుస్వామి, అన్నదాన కమిటీ చైర్మన్ రామాంజినేయులు, ఉద్దేహాళ్ కృష్ణ, దేవన్న, ఆంజినేయులు, ఉద్దేహాల్ వన్నూరు స్వామి, నాయుడు ఫోటో స్టూడియో బసవరాజు, బొమ్మనహాల్ గౌడ, వైకాపా కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో స్థానం సాధించారు

డి.హిరేహాళ్ నవంబరు 6 ప్రభాతవార్త



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైకాపా నాయకులు

పాదయాత్రతో ప్రజలతో మమేకమై నాయకుడిగా ప్రజల గుండెల్లో స్థానం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన ఘనత జగన్‌మోహన్‌రెడి కే దక్కిందని వైకాపా మండల కన్వీనర్ హొన్నూరుస్వామి పిలుపు నిచ్చారు. ఆదివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడి విగ్రహానికి వైకాపా నాయకులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర సిఎం జగనన్న ప్రజా సంకల్ప పాదయాత్ర చేపట్టి నేటికి అయిదు సంవత్సరాలు కావడంతో సంఘీబావంగా నేడు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని మండల కన్వీనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ టెంకాయల మహేష్, వైకాపా నాయకులు మాధవరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, సర్పంచులు మల్లికార్జున, శ్రీనివాసులురెడ్డి, రుద్రేష్, ఉప సర్పంచు కరిడి మల్లికార్జున, విద్యాకమి ఛైర్మెన్ తొండ వెంకటేసులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, వైకాపా సీనియర్ నాయకులు రహంతుల్లా, రాళ్ళ తిమ్మారెడ్డి, సురేష్, గంగప్ప, ఎరిస్వామి, నాగయ్య, సింగాడి మంజునాథ, బసన్న, ఖాశీంపీర, నాగరాజు, గంగప్ప, జయరాం, నల్లబండ్ల వంద్రప్ప, మంజు, ఆనంద, తిమ్మారెడ్డి, లోకేష్, వన్నూరుస్వామి, వెంకటరెడ్డి, ఈశ్వర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో సాధన చేస్తే క్రీడల్లో మంచి గుర్తింపు





పోటీల్లో విన్నర్స్‌గా నిలిచిన బాలుర, బాలికల జట్లకు ట్రోఫీలు, మెడల్స్ అందిస్తున్న దృశ్యాలు

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త

పట్టుదలతో సాధన చేస్తే క్రీడల్లో మంచి గుర్తింపు పొంది ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల కార్యదర్శులు రవికుమార్, అంజన్న, అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, ఖోఖో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) స్కూల్ గేమ్స్ అండర్-14, 17 సెపక్‌తక్రా జిల్లా జట్లు, అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలబాలికలు (అండర్-18) పోటీలు, జట్ల ఎంపిక కార్యక్రమం అట్టహాసంగా జరుగగా వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మెన్ రామాంజినేయులు అధ్యక్షత వహించారు. జిల్లా వ్యాప్తంగా 300 మంది బాల బాలికలు పోటీల్లో తలబడ్డారు. బాలుర విభాగంలో ఆమిద్యాల జట్టు ప్రథమ స్థానంలో నిలువగా ఉరవకొండ మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం జట్టు ద్వితీయ స్థానంలో మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో తట్రకల్లు, ఆమిద్యాల, ఉరవకొండ జట్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. విజేత జట్లకు ముఖ్య అతిధులు ట్రోఫీలు, వ్యక్తిగత మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పీడీ సి.మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తవ్విన గుంతలో వారే పడ్డారు

- నైతికంగా మునుగోడులో కాంగ్రెస్ గెలుపు

బొమ్మనహాల్, నవంబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని కాంగ్రెస్ అభిమానులు ఉద్దేహాల్ గ్రామంలో ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ.. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి తవ్విన గుంతలో బిజెపినే పడిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేయించి, బిజెపి పార్టీ వల పన్నారని, ఉప ఎన్నికల్లో బిజెపి తుడిచిపెట్టుకుపోయిందని రాజగోపాల్‌రెడ్డి ఇటు ఎమ్మెల్యే పదవి, అటు ఉన్న గౌరవాన్ని కోల్పోయారు. బిజెపి పరువు పోగొట్టుకుందని, నైతికంగా ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పక్క రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులను మార్చడం, ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం బిజెపి మానుకుంటుందని వారు హితవు పలికారు. కాంగ్రెస్‌కు ఉన్న ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా నైతికంగా కాంగ్రెస్ గెలిచినట్లు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లింగదహాల్, బందూరు, కొత్తూరు, ఉంతకల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుత్తిలో వైకాపా సంబరాలు



వైకాపా నేతలు సంబరాలు చేస్తున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 6 ప్రభాతవార్త

వైఎస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర చేపట్టి 5 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఆదివారం వైకాపా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నాయి. ఈ సందర్భంగా గాంధీసర్కిల్‌లో వున్న వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, ఎంపిపి విశాలాక్షి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 341 రోజుల పాటు 2516 గ్రామాల పరిధిలో 3648 కిలోమీటర్ల మేర ప్రజా సమస్యలపై జగన్ పాదయాత్ర చేపట్టడం చారిత్రాత్మకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, పోలింగ్‌బూత్‌కన్వీనర్ రంగస్వామి, సుభాష్‌రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, విశ్వనాథ్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, బేడల వెంకటరాముడు, కౌన్సిలర్ ఫారుక్‌తో పాటు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుత్తిలో రాష్ట్రస్థాయి నృత్యపోటీలు

గుత్తి, నవంబర్ 6 ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని స్పందన ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం రాష్ట్రస్థాయి నృత్యపోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి, ఈ కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యులు రుకియాబేగం, గుత్తికోట సంరక్షణ సమితి చైర్మన్ విజయభాస్కరచౌదరి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆర్ఆర్ డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలకు గాను ఈటివి ఢీ, జబర్దస్త్‌కు సంబంధించి ఆర్టిస్టులు, డ్యాన్సర్లు హాజరయ్యారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ మణికంఠ పర్యవేక్షణలో ఈ పోటీలు కొనసాగాయి. ఈ సందర్భంగా జిల్లా నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి డ్యాన్సర్లు హాజరై తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. ఈ కార్య క్రమానికి పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కెకె విద్యాసంస్థ అధినేత సునీల్ ప్రత్యేక ఏర్పాట్లు గావించారు.

## అవినీతిని నిర్మూలించాలంటూ మున్సిపల్ సిబ్బంది ప్రతిజ్ఞ



సిబ్బంది ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 6 ప్రభాతవార్త

అవినీతిపై పోరాటం సాగిస్తాం అన్న నినాదంతో చేపట్టిన వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ నరసారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా లంచం తీసుకోవడం నేరం, ప్రోత్సహించడం అంతకుమించి నేరం వీటి నిర్మూలనకు కట్టుబడి వుంటామంటూ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సచివాలయం విభాగం క్లర్క్ ఇమాంహుసేన్, ఎఇ శరత్‌చంద్ర, హెల్త్ ఇన్‌స్పెక్టర్ రంజిత్, బిల్‌కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్ఐ షెక్షావలి, వార్డు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణకు మాదిగల ర్యాలీ

గుత్తి, నవంబర్ 6 ప్రభాతవార్త



మాదిగలు ర్యాలీ చేస్తున్న దృశ్యం

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో వున్న ఎస్‌సి వర్గీకరణ చేపట్టి 59 ఉప కులాలకు న్యాయం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఆర్‌అండ్‌బి అతిథిగృహం నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల్లో జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. చెప్పులు కుట్టేవారికి, డప్పు కళాకారులకు 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు. అనంతరం మాదిగల చైతన్యసదస్సుకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు డప్పు కాశీం, రాము, శివ, లాలెప్ప, వెంకటేష్, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు హిందూధర్మాన్ని ఆచరించాలి

గుంతకల్లు టౌన్, నవంబర్ 6 ప్రభాతవార్త



సభ్యత్వం స్వీకరిస్తున్న స్వామీజీ

ప్రతిఒక్కరు హిందూ ధర్మాన్ని ఆచరించాలని విశ్వహిందూపరిషత్ రాష్ట్ర సేవాప్రముఖ్ శ్రీరామమూర్తి, జిల్లా సేవాప్రముఖ్ అరుణ అన్నారు. హితచింతక్ దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక ఉమామహేశ్వర ఆశ్రమంలో శ్రీస్వరూపానందగిరిస్వాముల చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి హిందువు హితచింతక్ చేరాలని పిలుపునిచ్చారు. మొదటి సభ్యత్వం స్వామీజీ స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ గౌరవాధ్యక్షులు సుధాకర్‌గుప్తా, పట్టణ కార్యదర్శి ప్రతాప్, విశ్వహిందూపరిషత్ సేవావిభాగ్ పట్టణప్రముఖ్ బండి మురళి, నాయకులు జయలక్ష్మి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## గ్యార్మి షరీఫ్ రోజు జెండా ఊరేగింపు



గ్యార్మీ షరీఫ్ నిర్వహిస్తున్న దృశ్యం

కణేకల్లు, నవంబర్ 6 ప్రభాతవార్త

నేమతుల్లా ఖాద్రి మహ్మద్ నజ్ముల్ ఇస్లాం ఇమాం, పెద్ద దేవర మహబూబ్ పీర, నబిసాబ్, రఫీ, మాబుళ్ల, చైనా దాదాపీర్, జిహెచ్ కె శర్మన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందించిన ఎమ్మెల్సీ

-కష్టాల్లో ఉన్నవారికి ప్రభుత్వం ఆదుకొంటుందన్న వై.శివరామిరెడ్డి



సీయంఆర్‌ఎఫ్ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని రేణిమాకుపల్లి గ్రామానికి చెందిన కురుబ పురుషోత్తంకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన 20వేల రూపాయల ఆర్థిక సాయం చెక్కును ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అందజేశారు. వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని తన నివాసంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన చెక్కు అందించిన అనంతరం మాట్లాడుతూ పురుషోత్తం అనారోగ్యం బారినపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడని అందుకు అయిన ఖర్చును సీయంఆర్‌ఎఫ్ కింద మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోగా అతని పరిస్థితిని సీయంఒకు వివరించడంతో ఆర్థిక సాయం మంజూరు అయిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని రోగాలకు చికిత్స చేయించుకున్న రోగులకు ఆసుపత్రి ఖర్చులను సీయంఆర్‌ఎఫ్ ద్వారా అందిస్తూ అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పురుషోత్తం సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణిమాకులపల్లి సర్పంచ్ బోయ రామాంజినేయులు, నాయకులు సుధాకర్, పాల్తూరు మాలింగ పాల్గొన్నారు.

## ఆటాడుకుందాం రా..పోటీలకు విశేష స్పందన

-నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహణ



చేతిరాత పోటీలకు హాజరైన విద్యార్థులు



చెస్ పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులు

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త

నవంబర్ 14న జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఉరవకొండకు చెందిన నిస్వార్థ సంస్థ విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆటాడుకుందాం రా..ఆటల పోటీలు రెండో వారం పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం కొనసాగాయి. మంచి చేతిరాత, చిత్రలేఖనం, చెస్, చెట్టు, అమ్మ, గురువు గురించి వకృత్వ పోటీల్లో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన 300 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు నవంబర్ 14న జరిగే జాతీయ బాలల దినోత్సవంలో ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని నిస్వార్థ సంస్థ తెలిపింది. ఈ కార్యక్రమంలో నిస్వార్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్, ప్రతినిధులు వీరన్న, చంద్రమోహన్, ఎర్రిస్వామి, వేణుగోపాల్, చిరంజీవి, మల్లేష్, శ్రీనివాసులు, శైలజ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మండల నూతన కమిటీ ఎన్నిక

-మండల అధ్యక్షుడిగా ఎన్.మల్లప్ప ఎన్నిక ఎకగ్రీవం

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త



నూతన కమిటీ బాధ్యులకు ఎన్నిక పత్రాలు అందిస్తున్న జిల్లా కమిటీ కన్వీనర్ యం.రాజు

ఎంఆర్‌పీఎస్ ఉరవకొండ మండల నూతన కమిటీ ఎన్నికైంది. పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఆదివారం జిల్లా కమిటీ కన్వీనర్ యం.రాజు ఆధ్వర్యంలో మండల నాయకులతో సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా ఆమిద్యాలకు చెందిన ఎన్.మల్లప్పను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పి.చిన్న ఎన్నప్ప (వెలిగొండ), మండల ప్రధాన కార్యదర్శిగా వి.సురేష్ (రాయంపల్లి), కార్యదర్శిగా కె.రామన్న (ఆమిద్యాల)లతోపాటు జె.సోమశేఖర్, వై.చంద్ర, యం.మల్లికార్జున, వన్నూరుస్వామిలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు మెటీరియల్ అందిస్తున్న నిస్వార్థ ప్రతినిధులు

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షకు నిస్వార్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. పట్టణంలోని స్థానిక శ్రీ కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం మధ్యాన్నం జరిగిన కార్యక్రమంలో నిస్వార్థ సభ్యురాలైన దాత, జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో అటెండర్‌గా పనిచేసే రాజేశ్వరి సమకూర్చిన మెటీరియల్‌ను పంపిణీ చేయడం జరిగిందని నిస్వార్థ ప్రతినిధులు తెలిపారు. ఎన్ఎంఎంఎస్ పరీక్ష 2023 ఫిబ్రవరి 5న జరుగుతుందని ఇందులో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నెలకు 1,000 రూపాయల చొప్పున 4 సంవత్సరాలు స్కాలర్‌షిప అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్, గీతా ప్రచాకర్ దివాకర్, చంద్రమోహన్, ఎర్రిస్వామి, చిరంజీవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన బండి కిష్టప్ప



ఆశీర్వదిస్తున్న బండి కిష్టప్ప

రాయదుర్గం,నవంబర్ 6 ప్రభాతవార్త

రాయదుర్గం వాల్మీకి సేవా సమితి అధ్యక్షుడు బండి కిష్టప్ప రాయదుర్గం పట్టణానికి చెందిన వ్యాపారి ఎంఎన్. కృష్ణమూర్తి కుమార్తె నిశ్చిర్థ కార్యక్రమానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఆదివారం పట్టణంలోని చిందనూరు కళ్యాణమండపంలో మల్లి శెట్టి నరసింగప్ప కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు పావని కార్తీక్ ల నిశ్చితార్థం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి న్యాయ సలహాదారులు రవిచంద్ర, న్యాయవాదులు సూర్య జాన్సన్, హనుమాన్, జి. రావు, కురుబ గురుమాల్, శ్రీనివాసులు, విశ్రాంత విద్యుత్ ఉద్యోగి గొల్ల గోపాల్, గొల్ల కేడిమి నాగరాజు, గొల్ల కేడిమి సంక్షేమ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజన్న, మీడియా సలహాదారులు మల్లయ్య పాల్గొన్నారు.

# వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చే విధంగా సత్యపాల్ కమిటీని పునరుద్ధరించాలి

అమడగూరు, నవంబర్ 6 ప్రభాతవార్త

వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చే విధంగా సత్యపాల్ కమిటీని పునరుద్ధరించేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి శ్రీసత్యసాయి ఉమ్మడి జిల్లా వడ్డెర సంఘం నాయకులు మండలంలోని అహమ్మదాబాద్ గ్రామ సచివాలయంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దళవాయి వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి జరిపిటీ కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు వడ్డె సిమెంట్ పోలన్నల ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి జరిపిటీ కృష్ణమూర్తి మాట్లాడుతూ 1973 ముందు డిఎస్‌టి జాబితాలో వున్న ఎరుక లు, యానాదులు, లంబాడీలు, కైంకడీలను సంచారజాతులుగా గుర్తించారు. 1973లో ఎరుకలు, యానాదులు, లంబాడీలు, కైంకడిలను ఎస్‌టి జాబితా లో చేర్చి వారి కులాల అభివృద్ధికి ప్రభుత్వాలు సహకరిం చాయని ఒక వడ్డెర జాతికి మాత్రం బిసి-ఎలో చేర్చి మా కులాన్ని రాజకీ, సామాజిక, ఆర్థిక, ఉపాధి రంగాల్లో వెనుకబాటు తనానికి గురై నానా అవస్థ లు పడు తున్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి కంటే దుర్భర జీవితాన్ని అనుభవిస్తూ అన్ని కులాల కంటే ఎక్కువ శ్రమతో జీవనం సాగిస్తూ అభివృద్ధికి నోచుకోక చాలా దీన స్థితిలో జీవనం సాగిస్తున్నట్లు వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తమరు జిల్లా పునర్విభజన సమయంలో నియోజకవర్గం అభివృద్ధిని దృష్టిలో వుంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వా రా హిందూపురం జిల్లా కేంద్రంగా మారుస్తారన్న విషయంపై శ్రీసత్య సాయిబాబా ఆశీస్సులతో శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంగా పుట్టపర్తి ఏర్పాటు చేయడంతో తమ కృషి వెలకట్టలేనిదని యావత్ నియోజకవర్గం ప్రజలు మీకు రుణపడి వుంటార న్నారు. ఇదే తరుణంలో వడ్డెర జాతిపై మమకారం వుంచి మా సాధకబా ధలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో మా వడ్డెర వాణిని వినిపించి సత్య పాల్ కమిటీని పునరుద్ధరి ంచే లా అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి ముఖ్యమంత్రి ద్వా రా క్యాబినెట్‌లో తీర్మానం చేసి కేంద్రానికి పంపి వడ్డెర్ల మదిలో చిరస్థాయిగా చిలినిపో యేలా ఎస్‌టి సాధనకు తమ వంతు సహా య సహకారాలు అందించాలని వారు కోరారు. అలాగే పుట్టపర్తి జిల్లా కేంద్రంలో వడ్డెర కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పుట్టపర్తి పట్టణంలో 25 సెంట్ల స్థలాన్ని కేటాయించాలని కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి రెండు రోజుల్లో స్థలాన్ని కేటాయిస్తామని అది వడ్డెర్ల సంఘం పేరు మీద రిజిస్టర్ చేపిస్తామని హామి ఇవ్వడం జరిగింది. వడ్డెర కార్పోరేషన్‌కు 500 కోట్ల రూపాయల నిధులు కేటాయించి వడ్డెర్ల అభివృద్ధికి చేయూత అందించే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ వైస్‌ఎంపిపి రామచం ద్ర, మండల కన్వీనర్ భాస్కర్, పుట్టపర్తి అధ్యక్షులు మారెప్ప, ఉపసర్పంచు వెంకటరమణ, వెంకటరాముడు, శ్రీనివాసులు, ఇందుకూరుపల్లి ఉత్తన్న, నల్ల మాడ అధ్యక్షులు శ్రీరాములు, ఒడిసి చిన్నప్పయ్య, శ్రీనివాసులు, ఎర్ర వంకపల్లి శ్రీరాములు, నారాయణ, నల్లమాడ లక్ష్మీదేవి, కుంచపు లక్ష్మీ పతి, అశో క్, ప్రసాద్, వడ్డెపల్లి ఉత్తప్ప, తదితర వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేస్తున్న వడ్డెర్లు

# బీడీ కార్మికులకు న్యాయం జరిగే వరకు విశ్రమించను

## - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 6 ప్రభాతవార్త

బీడీ కార్మికులకు న్యాయ జరిగే వరకు విశ్రమించనని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్‌ఆర్ మినీ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన బీడీ కార్మికులతో జె.సి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అందరికి అండగా వుంటామని, ఇప్పటి వరకు 70 శాతమే సాధించామన్నారు. 1994లో 405 మంది బీడీ కార్మికులకు స్థలాలు ఇవ్వడం జరిగిందని అప్పట్లో మౌళిక వసతులు, రవాణా తదితర కారణాల కారణంగా అక్కడికి వెళ్లేందుకు చాలా మంది వెనుకడుగు వేశారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కానీ ఈ స్థలాలను రాజకీయం చేయాలని చూశారన్నారు. బీడీ కార్మికుల కోసం ఉన్నత న్యాయస్థానంను ఆశ్రయించి వారి తరుపున పోరాడా మని గుర్తుచేశారు. సమావేశానికి సగం మంది మాత్రమే హాజరయ్యా రని మిగిలిన వారిని కలుపుకుని మరోసారి సమావేశం సమావేశం పెట్టుకుని ప్రతి ఒక క్కరు ఇళ్లు కట్టుకునే వరకు విశ్రమించేదిలేదన్నారు. త్వరలోనే అంతా కలిసి జిల్లా అధికారులను కూడా కలుద్దామన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఎవరికి డబ్బులు ఇవ్వరాదని సూచించారు. తరువాత బీడీ కార్మికుల లేఅవుట్‌లో లబ్దిదారుల ప్లాట్లు, తదితర వాటి వివరాలను కార్మికులకు వివరించారు. అంతకు ముందు బీడీ కార్మికులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, తేదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జె.సి

# వైసిపి నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



వైసిపి నాయకున్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

ఓబుళదేవరచెరువు, నవంబర్ 6, ప్రభాతవార్త : మండలంలోని ఉంట్లవారిపల్లికి చెందిన వైసిపి నాయకుడు ఉంట్ల సదాశివారెడ్డి అనారోగ్య కారణంగా వైద్య చికిత్సలు చేయించుకిని విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదివారం సదాశివారెడ్డి ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట ఓడీచెరువు టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్ణారెడ్డి, వైసిపి నాయకులు తుమ్మల షామీర్‌బాష, లక్ష్మిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, నరసింహరెడ్డి, ప్రభాకర్‌నాయుడు, బాబ్‌జాన్, రమేష్, సర్పంచ్ గోవిందు, వార్డు సభ్యులు జానీబాష తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే నాడు జగన్ సంకల్పయాత్ర

## - సర్పంచు తలారి అరుణ



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

యాడికి, నవంబర్ 6 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర చేపట్టి నేటికి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని రాయలచెరువు గ్రామంలో వైఎస్‌ఆర్ పార్టీ కార్యాలయంలో సర్పంచు తలారి అరుణ ఆధ్వర్యంలో ఆదివారం కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఎలా పరిష్కరించాలో ప్రణాళికలు రచించుకునేందుకు ఈ సంకల్పయాత్ర ఎంతో ఉపయోగపడినట్లు ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అందుకు గుర్తుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైకాపా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రారెడ్డి, తలారి నాగేష్, మోటుపల్లి రవికాంత్, జెసి రషీద్, వెంకటనారాయణరెడ్డి, వెంకటనారాయణ, హనుమంతరెడ్డి, రంగా, మద్దినేని మధు, ఉపేంద్రగౌడ్, వైసిపి కార్యకర్తలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# వైభవంగా గ్యార్మీ గ్రామోత్సవం

యాడికి, నవంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువులో ఆదివారం ముస్లిం భక్తుల ఆధ్వర్యంలో గ్యార్మీ గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం నగరూరు రోడ్డు లో వెలసిన మహబూబ్ సుబహాని జెండా కట్ట వద్ద ముస్లింలు ప్రత్యేకంగా స్వామివారికి ఫతేహా, దరూద్, తదితర ఆధ్యాత్మికతను చాటి అనంతరం స్వామివారికి ప్రత్యేక గంధం, జెండాలను మేళతాళాలతో భాజాభజంత్రీలతో బజారువీధి, బొడ్రాయి, నగరూరురోడ్డు కూడలి మీదుగా చందన గేటు వరకు ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా మత గురువులు గ్యార్మీ విశిష్టతను, గ్యార్మీ ఆవశ్యకతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు. గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



జెండాకట్ట వద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

# కమనీయం రంగనాథుని కళ్యాణం

తాడిపత్రిరూరల్, నవంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరు కోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామి వారి కళ్యాణం ఆదివారం కమనీయంగా జరిగింది. కార్తీకమాసం పురస్కరించుకుని బెంగుళూరుకు చెందిన చెన్నారవికుమార్, ఆయన కుటుంబసభ్యులు స్వామి వారి కళ్యాణోత్సవాన్ని జరిపించారు. ఇందులో భాగంగా మంగళవాయిద్యాల నడుమ, సుగంధపుష్పాలతో శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి ఉత్సవవిగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా వేదపండితులు సుబ్బారావు, కిరణ్‌కుమార్‌శర్మ, నందమయ్యలు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ ఇఒ వెంకటనరసయ్య, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం, తదితరులు పాల్గొన్నారు.



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామికి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

# శివాలయంలో పంచముఖ కవచం అందచేసిన జె.సి అశ్మిత్‌రెడ్డి



పూజల్లో పాల్గొన్న జె.సి అశ్మిత్ రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 6 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి వెండితో తయారు చేయించిన పంచముఖ పరమేశ్వర కవచాన్ని అందచేశారు. కార్తీకమాసం పురస్కరిం చుకుని జె.సి అశ్మిత్‌రెడ్డి పంచముఖ కవచంతో ఆలయానికి రాగానే అర్చకులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన పంచముఖ కవచాన్ని అర్చకులకు అందచేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు పట్టువస్త్రం సమర్పించి స్వామివారి తీర్థప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు.

# బళ్లారి రోడ్లపై గుంతలు పూడ్చి ప్రతిఘటన

బళ్లారి, నవంబర్ 06, ప్రభాతవార్త ; నగరంలోని వివిధ రోడ్లపై పడిన గుంతలు వాహనదారులకు, పాదాచారులకు ప్రమాకరంగా పరిణమించడంతో చర్యలు తీసుకోవాల్సిన మహానగ రపాలికె యంత్రాం గం, జిల్లా అధికార యంత్రాంగం స్పందించకపోవడంతో స్థానికులే నడుం కట్టారు. చేతులు కలిపారు. రోడ్లపై పడిన గుంతలను పూడ్చి పెట్టారు. ఆదివారంనాడు 'వాయిస్ బళ్లారి' ఆధ్వర్యంలో స్థానికులంతా కలిసిగట్టుగా రోడ్లపై పడిన గుంతలను ఇసుక, సిమెంట్, కంకరతో కూడిన మిక్సింగ్ కాంక్రీట్‌ను నగరంలోని వివిధ రోడ్లపై పడిన గుంతల్లో నింపి వాహనదారులకు ఇబ్బంది లేకుండా పూడ్చి పెట్టారు. నగరంలోని ప్రధాన రహదారులపై పడిన గుంతలు ప్రాణాంతకంగా ప్రమాదకరంగా ఉండడంతో పలుమార్లు మహానగరపాలికె జిల్లాధికారికి, మహానగరపాలికె యంత్రాంగానికి స్థానికులు, సంఘ సంస్థలు విజ్ఞప్తులు చేసినా వినతి పత్రాలు సమర్పించినా ఎటువంటి ప్రయోజనం కనిపించకపో వడంతో తప్పని పరిస్థితుల్లో తామే రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వాయిస్ బళ్లారి ప్రతినిధులు తెలిపారు. జిల్లా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగం చేయాల్సిన పనిని తాము చేయాల్సి వచ్చిందని, తమ నిరస నలో భాగంగా ఈ కార్యాన్ని చేపట్టినట్లు తెలిపిన వారు, తక్షణమే నగరంలోని వివిధ రోడ్లను బాగు చేయాలని, ప్రజల సమస్యలకు స్పందిం చాలని, నిర్ల క్ష్యం వహిస్తే రాస్తారోకో తదితర పోరాటాలు చేపట్టడం ఖాయమని హెచ్చరి ంచారు. ఈ ప్రతిఘటనలో సిద్దరామన్నగౌడ, హవినాష్, భరత్, డా.బి.కె. సుందర్, డా.శశిధర్‌రెడ్డి, సామాజిక కార్యకర్తలు అల్లీపుర శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, వినోద్‌బాగ్రేచా, విశ్వమూర్తి, ప్రవీణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రోడ్లపై పడిన గుంతలను పూడ్చి నిరసన తెలియజేస్తున్న స్థానికులు

# గాయపడిన రిపోర్టర్‌ను పరామర్శించిన పలువురు జర్నలిస్టులు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 6 ప్రభాతవార్త

రెండు రోజుల క్రితం బంధువుల దాడిలో గాయపడిన రిపోర్టర్ గిరిని ఆదివారం వార్త విలేకరి సుబ్బారెడ్డితో పాటు పలువురు జర్నలిస్టులు పరామర్శి ంచారు. ఈ సందర్భంగా వార్త విలేకరి సుబ్బారెడ్డితో పాటు పలువురు జర్నలిస్టులు గిరి నివాసానికి చేరుకుని దాడికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా వుండాలని జర్నలిస్టులు అండగా వుంటామని ఆయనకు భరోసా కల్పించారు.



రిపోర్టర్‌ను పరామర్శిస్తున్న జర్నలిస్టులు

# కార్తీకమాసం పరంజ్యోతి అనుగ్రహ పూజలు



పరంజ్యోతి అనుగ్రహం గురించి వివరిస్తున్న దృశ్యం

యాడికి, నవంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని విజన్ పాఠశాలలో ఆదివాకం భక్తులకు సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో కార్తీకమాసం పురస్కరించుకుని పరంజ్యోతి అనుగ్రహం పూజలు నిర్వహించి పలు ఆధ్మాత్మిక వచనాలతో పాటు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో మానవులు కోరికలు, సమస్యలు, కష్టాల నుండి విముక్తి కలిగించి జీవన సార్ధకతను, పరమార్థాన్ని తెలియచేయడానికే పరంజ్యోతి స్వరూపులు అమ్మా భగవానుల రూపంలో ఈ భూమిపై వెలి శారని వారి అనుగ్రహంతో భక్తుల జీవితాల్లో ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనం దం సమకూరి ఆధ్మాత్మిక మార్గాల్లో పయనిస్తుండడం విశేషమని సేవక్‌స్వాతి సూర్యప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా కార్తీకమాస విశిష్టత, పరంజ్యోతి అనుగ్రహం పూజా విశేషాలను వివరించారు. ఈ కార్య క్రమంలో కల్కి భగ వాన్ శిష్యులు సఫారేకుమార్, భాస్కర్, నాగేంద్ర, బూసి, ప్రకాష్, రమణ, మల్లికార్జున, నాగేంద్ర, అశోక్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన రిపోర్టర్‌ను పరామర్శించిన జె.సి అశ్మిత్‌రెడ్డి



రిపోర్టర్ గిరిని పరామర్శిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 6 ప్రభాతవార్త

పట్టణంలో గత రెండు రోజుల క్రితం బంధువుల దాడిలో గాయపడిన రిపోర్టర్ గిరిని ఆదివారం తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశి మ్‌త్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జె.సి అశ్మిత్‌రెడ్డి రిపోర్టర్ గిరి నివాసానికి చేరుకుని దాడికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా వుండాలని ఆయన భరోసా కల్పించారు.

# ఇసుక అక్రమ తవ్వకాలతోనే ఎల్లెల్సీ అక్విడక్ట్ పిల్లర్ కూలడానికి కారణం

## - జిల్లా జేడీఎస్ నాయకుడు జోళదరాశి తిమ్మప్ప ఆరోపణ

బళ్లారి, నవంబర్06, ప్రభాతవార్త ; తాలూకాలోని బి.డి.హళ్లి వద్ద హగరి నదిలో ఎల్లెల్సీ కాలువ అక్విడక్ట్ పిల్లర్ ఇటీవల కూలిపోయేందుకు కారణం ఇక్కడి ప్రజాప్రతినిధులు, అధికారుల మద్దతుతో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాల వల్లేనని జిల్లా జేడీఎస్ ప్రధాన కార్యదర్శి జోళదరాశి తిమ్మప్ప ఆరోపించారు. ఎల్లెల్సీ అక్విడక్ట్ కూలిన స్థలాన్ని పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎల్లెల్సీ అక్విడక్ట్ నిర్మాణం 1953లో జరిగిందని, సుమారు 40 సంవత్సరాలుగా హగరి(వేదావతి) నదికి భారీగా వరదనీరు రాలేదని, అయితే ఈ సంవత్సరం ఎగువన వాణీవిలాస్ డ్యాం తదితర ఉపనదుల నుంచి భారీగా వరదనీరు పారడంతో పిల్లర్ కూలిపోయిందని అధి కారులు, ప్రజాప్రతినిధులు చెబుతూ తమకుతాము సమర్పించుకుం టున్నారని, అయితే హగరి నదిలో యథేచ్చగా అక్రమ ఇసుక తవ్వకాలు జరుగు తున్నా యని, జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు వారి మద్దతుదారులు సంబంధిత గనులు, భూవి జ్ఞాన శాఖ అధికారుల కుమ్మక్కుతో అక్విడక్ట్ వద్ద ఇసుక తవ్వకాలు జరుగు తున్నందువల్లే పిల్లర్‌లు శిథిలావస్థకు చేరుకోవడం జరిగిందని, వరదనీటి ప్రవాహానికి పునాదిగా ఉన్న ఇసుక మొత్తం తవ్వకాల కారణంగా లేకపోవ డంతో పిల్లర్ కూలిపోయినట్లు ఆరోపించారు. ఇసుక తవ్వకాలు నిలిపివేయక పోతే మున్ముందు అక్విడక్ట్ ఆధారంగా ఉన్న మిగతా పిల్లర్‌లు కూడా కూలి పోయే ప్రమాదం ఉన్నదని తిమ్మప్ప చెప్పారు. తాత్కాలిక పిల్లర్ నిర్మాణ పనులు జరిగే స్థలానికి సందర్శించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు, రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్రలు అక్కడే బసచేసి హైడ్రామా చేశారని, ఏడు దశాబ్దాల క్రితం నిర్మించిన అక్విడక్ట్ పిల్లర్‌లు కూలిపో యినప్పుడు మాత్రమే రైతుల పట్ల శ్రద్ధ చూపే ఈ నాయకులు, కాలువలోకి నీరు లేని సమయంలో అక్విడక్ట్ పటిష్టతను ఎందుకు పరిశీలించలేదని ఆరోపించారు. ఎల్లెల్సీ కాలువ పిల్లర్ రిపేరీ తర్వాత కాలువకు కేవలం మూడు అడుగుల మేరకే నీరు వదిలారని, మరింత అధికంగా నీరు వదలాలని, అప్పుడే రైతులకు సాగునీరు అనుకులూమవుతుందని పార్టీ జిల్లా అధ్యక్షులు సోమలింగన్నగౌడ, కార్యా ధ్యక్షుడు బండేగౌడ, జి.లక్ష్మికాంతరెడ్డి, కప్పగల్ రసూల్‌సాబ్, వెంకటేష్, గౌసియా, పద్మ తదితరులు పాల్గొన్నారు.



తుంగభద్ర ఎల్లెల్సీ అక్విడక్ట్ పనులను పరిశీలిస్తున్న జిల్లా జేడీఎస్ నాయకులు సోమలింగన్నగౌడ, తిమ్మప్పలు

# బీజేపీ పటిష్టవంతం చేసేందుకు కార్యకర్తలు శ్రమించాలి

## - కురుగోడు బీజేపీ కార్యకర్తల సభలో జిల్లా మంత్రి బి.శ్రీరాములు

బళ్లారి, నవంబర్06, ప్రభాతవార్త ; వచ్చే విధానసభ ఎన్నికల్లో బీజేపీని మరింత పటిష్టవంతం చేసేందుకు కార్యకర్తలంతా సమిష్టిగా శ్రమించాలని రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి బీజేపీ ప్రభుత్వం వచ్చేందుకు కృషి చేయాలని, ఇందుకోసం కార్యకర్తలంతా సంఘటితం కావాలని రాష్ట్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు పిలుపుని చ్చారు. కురుగోడు పట్టణంలో ఏర్పాటు చేసిన కురుగోడు -కంప్లీ ప్రాంతాల బీజేపీ జిల్లాస్థాయి కార్యవర్గ పదాధికారులు, సభ్యుల సమావేశంలో పాల్గొని మంత్రి మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం స్వల్ప వ్యవధిలోనే ఎన్నో అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజాభిమానం పొందినట్లు, వచ్చే ఎన్నికల్లోనూ బీజేపీ విజయకేతనం ఎగరవేస్తుందని, అందుకు ఇప్పటి నుంచే కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వపు సాధనలు వివరించి చెప్పాలని, పార్టీలోకి కొందరు ప్రముఖుల్ని ఆహ్వానించాలని చెప్పారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోనాళ్ మురహరగౌడ, ఉపాధ్యక్షుడు సచ్చిదానందమూర్తి, బళ్లారి ఎంపీ వై.దేవేంద్రప్ప, మాజీ ఎంపీ జె.శాంత, మాజీ ఎమ్మెల్యే సురేష్‌బాబు, పార్టీ మండలాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ పదాధికారులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



కురుగోడులో జరిగిన బీజేపీ కార్యకర్తల సభలో ప్రసంగిస్తున్న జిల్లా మంత్రి శ్రీరాములు

# 8వ తేదీన చంద్రగ్రహణం సందర్భంగా శ్రీవారి ఆలయం మూసివేత

## -శుద్ధి, సంప్రోక్షణ అనంతరం బుధవారం నుండి దర్శనానికి అనుమతి

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త

ఈనెల 8వ తేదీన మంగళవారం పౌర్ణమి చంద్రగ్రహణం సందర్భంగా మండల పరిధిలోని పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంను మూసివేయనున్నారు. ఉదయం 6 గంటలకు ఆలయంను మూసివేసి గ్రహణానంతరం 9వ తేదీన బుధవారం ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణాధి పూజల అనంతరం ఆలయాన్ని తెరిచి స్వామివారి దర్శనానికి అనుమతించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఈ విషయాన్ని పరిగణిలోకి తీసుకోవాలని కోరారు.

# వైసిపి నాయకులు సంబరాలు



వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 6 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర చేపట్టి నేటికి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానిక వైసిపి నాయకులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైఎస్‌ఆర్ సర్కిల్‌లోని వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జె.సి అశ్మిత్‌రెడ్డిని కలిసిన తొగటవీరక్షత్రియ సంఘం అధ్యక్షులు



జె.సి అశ్మిత్‌రెడ్డితో తొగటవీర క్షత్రియసంఘం వారు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 6 ప్రభాతవార్త

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డిని తాడిపత్రి మండల తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షులు పూజారి నాగేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. తొగటవీరక్షత్రియ సంఘం నూతన అధ్యక్షునిగా పూజారి నాగేంద్ర ఎన్నికైన సందర్భంగా జె.సి అశ్మిత్‌రెడ్డిని ఆయన కలిశారు. ఈ కార్యక్రమంలో పరిశె నారాయణస్వామి, చింతా భాస్కర్, వేల్పుల రంగనాయకులు, లింగం రామాంజినేయులు, చట్టా బాలాజీ, పామిశెట్టి తులసిదాస్, వేలూరి రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

